# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 94 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 27, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

**ములుగు,అక్టోబర్26(నమస్తే ఉదయం):** దక్షిణభారత కుంభమేళాగా ఖ్యాతిగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మల మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర జరగనుంది. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర జరుగుతుండగా.. అధిక సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.



వనంలో కొలువైన వనదేవతలు జనం మధ్యకు రావడంతో అడవి అంతా జనసంద్రమవుతుంది. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇవాళ సమావేశమైన పూజారులు.. మినీ జాతర తేదీలను ప్రకటించారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్ఎన్నికలకు దూరం

- ఆప్ అధినేత కేజ్రీవాల్ నిర్ణయం



**న్యూఢిల్లీ,అక్టోబర్26(నమస్తే ఉదయం):** హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైన ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించిందని ఆ పార్టీ నేత సంజయ్ సింగ్ తెలిపారు. మహా వికాస్ అఘాఢీ కూటమిలోని పార్టీలకు మద్దతుగా తమ పార్టీ మిగతా.. 2లో

## ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

- యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి



**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన మిగతా.. 2లో

## కొడంగల్ నుంచే రేవంత్ పతనం

- కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి మిగతా.. 2లో



## స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా
# రూ.200 కోట్లు సాయం

- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ
- నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ
- ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మెగా
- కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 200 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది.

సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మేఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. మిగతా.. 2లో

## సన్నవడ్లకు
# రూ.500 బోనస్ వర్తింపు

- ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ఉద్యోగులకు రెండు డీఏల చెల్లింపు
- ములుగులో గిరిజన వర్సిటీకి 211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం



గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## చేయూత పెన్షన్ దారులను
# ఏకీకృతం చేస్తా

### మందకృష్ణ మాదిగ హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** చేయూత పింఛన్‌దారులందరినీ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏకీకృతం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని ఆ సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. చేయూత పింఛన్ తీసుకునే వారిని రేవంత్ ప్రభుత్వం నట్టేట ముంచిందని విమర్శించారు. వీరితో కలిసి బలమైన ఉద్యమం చేపడతామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నమ్మిన పింఛన్‌దారులు కాంగ్రెస్‌ను గెలిపించారని చెప్పారు. 10 నెలలు అయినా.. ఎందుకు పెంచి ఇవ్వడం లేదని ప్రశ్నించారు.
'ఏపీలో ఏప్రిల్ నెలలో మేం చంద్రబాబుకు వినతి పత్రం ఇచ్చాం. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని కోరాం. ఆయన జూన్‌లో అధికారంలోకి రాగానే ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలవి ఇచ్చారు. ఏపీలో కండరాల క్షీణత ఉన్నవాళ్లకు రూ.15 వేల పింఛన్లు ఇస్తున్నారు. రేవంత్ కంటే చంద్రబాబు చాలా నయం. తెలంగాణలో వచ్చే నెల మొదటి వారంలో గడిచిన 10 నెలల బకాయిలతో పాటు నవంబర్ పింఛన్ ఇవ్వాలి. లేదంటే ఉద్యమం తప్పదు. నవంబర్ 1 నుంచి 16 వరకు ప్రతిరోజు రెండు జిల్లాల్లో చేయూత పింఛన్ లబ్దిదారులకు చైతన్య సభలు నిర్వహిస్తాం. అప్పటికీ ఇవ్వకుంటే నవంబర్ 26న చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తాం 26న వికలాంగుల మహా గర్జన పేరిట వేలాది మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపడతాం. కాంగ్రెసేతర అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తాం. రేవంత్ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటాం' అని మందకృష్ణ అన్నారు.

## రేవంత్ వైఖరి వల్లనే
# పోలీసులు రోడ్డెక్కారు

- వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత సిఎందే
- హోంమంత్రి లేకపోవడం వల్లనే ఈ సమస్యలు
- మీడియాతో మాజీమంత్రులు సబిత, సునీత

**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** సీఎం రేవంత్‌రెడ్డి వైఖరి వల్లనే కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డెక్కాల్సి వచ్చిందని మాజీ మంత్రులు, బీఆర్ఎస్ మహిళా నేతలు సబిత ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డిలు ఆరోపించారు. హోంశాఖ నిర్వహిస్తోన్న రేవంత్ ఫెయిల్ అవ్వటంతోనే పోలీస్ కుటుంబాలు బయటకు వచ్చాయని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో సబిత ఇంద్రారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఏక్ పోలీస్ వ్యవస్థపై సీఎం రేవంత్



మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 18రోజులకు 4రోజులు కుటుంబంతో గడిపే పాత పద్ధతిని కొనసాగించాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారాయని అన్నారు. డీజీపీ స్థాయి అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రక్షకభటులే న్యాయం కావాలని రోడ్డు ఎక్కటం బాధాకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు రోడ్డు ఎక్కటం చరిత్రలోనే మెదటసారి అని చెప్పారు. ప్రజా పాలన అంటే.. ఇదేనా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. తెలంగాణలో హోంమంత్రి లేకపోవటంతోనే. కానిస్టేబుళ్ల బాధ ఎవరకి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. యూనిఫాం వేసుకుని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి తెలంగాణలో వచ్చిందని.. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమని చెప్పారు. స్వాతంత్రం దేశంలో పోలీసులే నిరసన చేపట్టడం తొలిసారి అని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. పోలీసులతో ఇళ్లలో వివిధ పనులు చేర్పిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీస్ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వం కోరారు. సచివాలయం ముందు రోజూ ధర్నాలు జరగటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఉందా అనే అనుమానం కలుగుతోందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.



## పోలీసుల ఆందోళనల వెనక
# కుట్రలు


- పోలీస్ ఉన్నతాధికారుల అనుమానం
- ఆందోళనలు చేస్తే కఠినచర్యలు తప్పవు
- రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రకటన విడుదల

**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** తెలంగాణ పోలీస్ బెటాలియన్లలో పనిచేసే కానిస్టేబుల్స్ చేస్తున్న ఆందోళనల పైన పోలీస్ శాఖ గుర్రుగా ఉంది. మిగతా.. 2లో

## కమీషన్ల కోసమే
# కాళేశ్వరం నిర్మాణం

- అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి
- అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది
- కేబినేట్ విస్తరణ అధిష్టానం, సీఎం చూస్తారు
- త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం
- మీడియాతో ఇష్టాగోష్టిలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

**న్యూఢిల్లీ,అక్టోబర్26(నమస్తే ఉదయం):** కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్



పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మిగతా.. 2లో

## తెలంగాణలో ఎక్కడా
# మంచినీటి సమస్య రావద్దు

- స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి
- మిషన్ భగీరథ నిర్వహణలో లోపాలు రాకూడదు
- అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు




**హైదరాబాద్,(నమస్తే ఉదయం):** తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాది మంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య మిగతా.. 2లో

## గుస్సాడీ గురువు
# కనకరాజు మృతి

- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, సిఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** గుస్సాడీ నృత్యాన్ని విస్తృత పరిచిన 94ఏళ్ల పద్మశ్రీ కనకరాజు కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. గిరిజన బిడ్డల సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడీ నృత్యంతో కనకరాజు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సొంతూరు కుమ్రం భీం



ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామం. ఆయన గత కొంత కాలంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అనేక ఆసుపత్రుల్లో మిగతా.. 2లో

# జర్నలిస్టుల అక్రిడేషన్లపై కమిటీ చర్చ

### 15 లోగా వినతులు సమర్పించాలని సూచన

హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం): రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన మంజూరికి అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ, ప్రథమ సమావేశం శనివారం, బూర్గుల రామకృష్ణారావు భవనంలో జరిగింది.

మీడియా అకాడమీ చైర్మన్ కె .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్, కె.శ్రీనివాస్ , సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమీర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్, ఆర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్, కె .నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.యస్. జగన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలను, ప్రింట్,






ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుండి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్‌కు అందజేయాల్సిందిగా కోరింది.

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే



కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమీషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు.

మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టుడుకు తుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

### సిఎం సోదరులు దండుపాళ్యం బ్యాచ్: కెటిఆర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు తెలంగాణ పాలిట దండుపాళ్యం ముఠాలా మారారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. న్యాయవాది భూములకే సీఎం సోదరులు ఎసరు పెట్టినట్లు వార్తలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. బాధిత వ్యక్తి న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళ్తే.. సీఎం సోదరులతో సెటిల్ చేసుకోమని చెబుతారా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నది పోలీసులా రేవంత్ ప్రైవేట్ సైన్యమా న్యాయవాదికే న్యాయం దక్కకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. ఓ వైపు రాష్ట్రంలో ఉన్న సోదరులకు తెలంగాణ

ఆస్తులను దోచి పెడుతూ.. మరోవైపు అమెరికాలో తమ్ముడి కంపెనీతో 1000 కోట్ల ఒప్పందంతో ఏం సందేశం ఇస్తున్నట్లు..అని నిలదీశారు. రాకేష్ రెడ్డి తండ్రి సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పని చేసినందుకు మీరు ఆ కుటుంబానికి ఇచ్చిన బహుమానం ఇదేనా.. అని కేటీఆర్ అడిగారు.

# తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, తదితరులు

హాజరయ్యారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిల్వలు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకల్ సోర్స్‌ల మీద దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్వో ఎలాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవుతున్నారని అన్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలి. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలి. మిషన్ భగీరథ ట్యాంకులను తరచూ శుభ్ర పరచాలి. మిషన్ భగీరథ పైప్ లైన్ల లీకేజీని అరికట్టాలి. తాగునీటి సరఫరాపై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించండి.

నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయండి. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్‌ను రూపొందించు కోవాలి. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ఎలాన్ ఉండాలి. ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీరు రాకపోతే ప్రత్యామ్నాయం చేసుకోవాలి. మోటు పాట్లు సవరించుకొని పనితనాన్ని మెరుగుపరుచు కోవాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాం శంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్ట గోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్షి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్

కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాంమని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు.పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మూసీ బ్యూటిఫికేషన్ కల్ల

### డబ్బుల కోసమే రేవంత్ యత్నం: ఈటెల విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం): సీఎం రేవంత్ రెడ్డి మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బు సంచులు నింపుకోవడానికేనని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోమారు ఆరోపించారు. ఇప్పటివరకు నిర్మించిన మురుగు శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ)లను ప్రారంభించే తెలివి సీఎంకు లేదని దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ఈటల.. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రా, మూసీ పేరుతో కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. పేదలకు అన్యాయం చేసి పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం తెలిసేందుకు ఆరేళ్లు పడితే.., రేవంత్ దుర్బుద్ధి ఆరు నెలల్లోనే బయట పడిందన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలనకు మంచి రోజులు ముగిశాయన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీలో విషపదార్థాలు, రసాయనాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా రూ.200 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

(మొదటి పేజీ తరువాయి)

యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు దూరం

(మొదటి పేజీ తరువాయి)

కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ విషయంలోనూ ఆమ్ ఆద్మీ పార్టీ ఇదే వైఖరి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. హేమంత్ సోరెన్‌కు మద్దతుగా ఝార్ఖండ్ ముక్తి మోర్చాకు కేజీవ్రాల్ ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్రలోని 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరనుండగా.. ఝర్ఖండ్‌లో 13, 20 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెలువడనున్నాయి. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి పోటీగా విపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమి స్థాపించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీ, గుజరాత్, హరియాణా రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలిసి ఆప్ పోటీ చేసింది. ఒక్క పంజాబ్‌లో మాత్రం ఒంటరిగా బరిలోకి దిగింది. ఇటీవల జరగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సొంతంగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైంది. తాజాగా మహారాష్ట్ర, ఝర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా నిలిచింది.

## పోలీసుల ఆందోళనల వెనక కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

విధులను బహిష్కరిం చటం, రోడ్ల పైకి వచ్చి ఖాకీలే ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనగా పోలీస్ శాఖ భావిస్తోంది. ఈ పరిణామాన్ని ఏమాత్రం లైట్ తీసుకోకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు శాఖలో పనిచేస్తూ జన జీవనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తున్న పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైనట్లు సమాచారం. పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్‌కు సెలవుల విషయంలో పాత పద్ధతిని అనుసరిస్తామని ఇప్పటికే చెప్పినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేస్తున్నారని పోలీస్ శాఖ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై తీవ్రమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా నిరసనలకు దిగిన కొంతమందిని పోలీస్ శాఖ ఇప్పటికే గుర్తించింది. కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వం అంటే గిట్టని కొన్ని రాజకీయ శక్తుల హస్తముందని పోలీస్ శాఖ అనుమానిస్తోంది. ఈ క్రమంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ తీవ్రంగా స్పందించారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.

## గుస్సాడీ గురువు కనకరాజు మృతి

(మొదటి పేజీ తరువాయి)

చూపించిన ప్రయోజనం లేకపోయింది. గుస్సాడీ నృత్యాన్ని కాపాడుతూ వచ్చిన వ్యక్తిగా పేరు ఉన్న కనకరాజుకు కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించింది. అప్పటి రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును నవంబర్ 9న అందుకున్నారు. వందల మంది యువకులు ఆయన వద్ద గుస్సాడీ నృత్యం నేర్చుకొని శిష్యులుగా మారారు. గిరిజన బిడ్డలకు ఎంతో ఇష్టమైన గుస్సాడీ నృత్యానికి వన్నె తేవడమే కాకుండా పద్మశ్రీ అందుకొని తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచిన కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు చేస్తామని ప్రకటించారు. గుస్సాడీ కళాకారుడు కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారిక లాంఛనాలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. కనకరాజు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. గుస్సాడీ నృత్యం కోసం ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. కనకరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బోనస్ దేవుడెరుగు.. మద్దతుకే దిక్కులేదు: కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్26(నమస్తే ఉదయం): తెలంగాణలో తెల్ల బంగారం తెల్లబోతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పత్తి కొనుగోళ్ల తీరుపై ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బోనస్ దేవుడెరుగు.. మద్దతు ధరకే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. దళారుల చేతిలో పత్తి రైతులు చిత్తవుతున్నారని పేర్కొన్నారు. కొర్రీలతో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపేసిందని చెప్పారు. రైతు ఆగమవుతుంటే ప్రభుత్వం పత్తా లేదన్నారు. పత్తి కొనుగోళ్ల అంశంలో ప్రభుత్వ చొరవ లేదని వ్యాఖ్యానించారు. రైతు డిక్లరేషన్ బోగస్.. కర్షక ద్రోహి కాంగ్రెస్ అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మహారాష్ట్రలో విజయం కాంగ్రెస్ కూటమిదె

### - గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గర్జిబౌరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ బెల్లయ్య నాయక్

**శంషాబాద్, అక్టోబర్ 26( నమస్తే ఉదయం):** మహారాష్ట్రలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూటమి ఘన విజయం సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్. మహారాష్ట్రలోని గచ్చిబౌరీ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ బెల్లయ్య నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం శంషాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్. శివసేన. శరత్ పవర్ నేతృత్వంలోని ఎన్సిపి కూటంగా ఏర్పడి శాసనసభ ఎన్నికల బరిలో దిగాయని తెలిపారు . తనకు కేటాయించిన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆశాజ్యోతి యువ నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని బెల్లయ్య నాయక్ అన్నారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పై. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందుగా రూపొందించిన ఎన్నికల ప్రణాళిక ప్రకారం క్షేత్రస్థాయి నుండి తన పథకాన్ని అమలు చేసుకుంటుందని అన్నారు. కర్ణాటక. తెలంగాణ రాష్ట్రాల మాదిరిగ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

## డీసీఎం ఢీకొని ఒకరి మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 26 (నమస్తే ఉదయం):** ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై సైకిల్ మీద వెళుతుండగా డీసియం రూపంలో మృత్యువు ఒకరిని కబలించింది. మరో వ్యక్తి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఐ సత్యకుమార్,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..పద్మశాలిపురం ప్రాంతానికి చెందిన బిజ్జారం అనంతయ్యగౌడ్ (52) సువర్ణ దంపతులు వీరికి ఇద్దరు పిల్లలు 15 సంవత్సరాల నుండి కాటేదాన్ పారిశ్రామిక వాడలో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు.లక్మీగూడ ప్రాంతానికి చెందిన కోవాకుల అంజయ్య (52) చంద్రకళ దంపతులు వీరికి ఇద్దరు పిల్లలు వృత్తి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇద్దరు కలిసి సైకిల్ తీసుకొని కాటేదాన్ ఆటోస్టాండ్ రోడ్డు ప్రక్కన కలిసి వెళ్తున్నారు.ఎస్ పి పోలీప్యాక్,బ్లైండ్ కలర్స్కు చెందిన హర్యానాకు చెందిన హెచ్ఎర్ 55ఎస్ 9780 డీసియం లోడుతో వెనుక నుండి ఇద్దరిని ఢీకొట్టడంతో రక్తం మడుగులో తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు వెంటనే డీసియం డ్రైవర్‌ను పట్టుకొని చితకబాదడంతో పారిపోయాడు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు ఇద్దరిని చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ అనంతయ్య గౌడ్ మృతి చెందాడు.తీవ్రగాయాలకు గురైన అంజయ్య పరిస్థితి విషమంగా ఉంది. డీసియం డ్రైవర్ పై మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల వైద్యానికి ఎంతో దోహదం: ఎమ్మెల్యే జిఎంఆర్


**దేవరకద్ర(చిన్న చింతకుంట), అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండల కేంద్రానికి చెందిన కృష్ణ, లత దంపతుల కుమార్తె చారిక కు గుండె ఆపరేషన్ కోసం ఇటీవల దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 4,10,000 రూపాయల



ఎల్ఓసి అందజేయడంతో, ఇటీవల నిమ్స్ ఆస్పత్రిలో చిన్నారి చారికకు విజయ వంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌ల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్న చింతకుంట, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** చిన్న చింతకుంట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు, అధికారులతో కలసి లబ్దిదారులకు చెక్



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

లు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు అవకాశం లేకుండా, పారదర్శకంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు.








కార్యక్రమంలో పాల్గొన్న మహిళ రైతులు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రెటరీ అమిత్ శుక్ల, మామిడి తోటలను పరిశీలిస్తున్న అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి బృందం

## నీటి సంరక్షణ మనందరి బాధ్యత

### కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రెటరీ అమిత్ శుక్ల

### కేటీదొడ్డి మండలానికి సందర్శించిన జలశక్తి అభియాన్ బృందం


**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):**

నీరు మన జీవనాధారమని, నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని జలశక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల అన్నారు. శనివారం కేటిదొడ్డి రైతు వేదికలో ఏర్పాటు చేసిన జలశక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారిశక్తి సే జలశక్తి అనే ఇతివృత్తంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రెటరీ అమిత్ శుక్ల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని వర్షపు నీటిని సంరక్షించుకునేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో వర్షపాతం చాలా తక్కువగా ఉన్నందున నీటి కొరత తలెత్తకుండా ప్రజలు నీటిని రక్షించలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు ఏమిటో తెలుసుకొని, వాటికి ఉత్తమమైన పరిష్కార మార్గాలను సూచించారు. రాబోయే ఐదు సంవత్సరాలలో నీటిని సంరక్షించడానికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమని అన్నారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచుకోవాలన్నారు. సాగు కోసం రైతు సమూహాలకు బోరుబావుల రీచార్జ్ సౌకర్యం అందించడం ముఖ్యమని వివరించారు. నీటి వృథా నివారించేందుకు సరైన నీటి చానెల్స్ నిర్మించాలన్నారు. ముఖ్యంగా మహిళలు భాగస్వామ్యంపై ఈ కార్యక్రమంలో ముందుండి నీటి ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని అన్నారు.

చెట్లు పెంచడం, వివిధ రకాల పండ్ల తోటలను పెంచాలన్నారు. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడగలమని అన్నారు. నీటిని వృథా చేయకుండా, అవసరానికి తగిన విధంగా మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా అందరూ నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం %చీ=జు+ూ% పథకం కింద ఏర్పాటు చేసిన పండ్ల తోటల పెంపకం ఉద్యానాన్ని సందర్శించారు. ఈ సమావేశంలో జల శక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్ మధుసూదన్,డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు, అడిషనల్ డి ఆర్ డి ఓ నరసింహ,స్వయం సహాయక సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.







## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం : దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

### కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన పాలకమండలి

### ఘాట్ రోడ్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలో శంకుస్థాపన: ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్న చింతకుంట, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):**

దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలంలోని ప్రముఖ శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం శనివారం జరిగింది.

ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, నూతనంగా ఎన్నికైన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి కి, పాలకమండలి సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... మన అందరి ఇలవేల్పు శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు, జాతర ఘనంగా నిర్వహించేందుకు మూకుమ్మడిగా అందరం కలిసి పనిచేసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు, నూతన పాలకమండలి,అధికారులు నిరంతరం భక్తులకు అందుబాటులో ఉండి, ఏర్పాట్లను, మౌలిక వసతులు పర్యవేక్షించాలని, తాను బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుండి ముగిసే వరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జాతరలో పర్యటిస్తానని తెలియజేశారు, త్వరలో ఘాట్ రోడ్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, జాతరలో శాశ్వత మంచినీటి పరిష్కారానికి 34 లక్షల రూపాయలు ఇప్పటికే మంజూరు చేయించామని, రాబోయే రోజుల్లో కాటేజెస్, సామాన్య ప్రజలు వివాహాలు చేసుకునేందుకు వీలుగా స్వామివారి సన్నిధిలో కళ్యాణమండపం నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా జిఎంఆర్ తెలియజేశారు. బ్రహ్మోత్సవాలలో విఐపిల కన్నా సామాన్య భక్తులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## మైనర్ బాలిక మృతికి కారణమయిన బండ్ల రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి : బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి

### మల్దకల్ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** మైనర్ బాలిక ఆత్మహత్య కేసులో ప్రముఖ కాటన్ సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

శనివారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ...దొంగతనం నేరం మోపడం తో అవమానకరంగా భావించి ఆత్మహత్య చేసుకున్న మైనర్ బాలిక కొద్దీ రోజుల క్రితం చికిత్స పొందుతూ మృతి చెందింది. దీనికి కారణం అయిన యజమాని బండ్ల రాజశేఖర్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి, మల్దకల్ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని జిల్లా అధ్యక్షుడు అన్నారు.మల్దకల్ మండలం బిజ్జారం గ్రామానికి చెందిన రాజేశ్వరి అమ్మాయి గత కొన్ని నెలలుగా దరూర్ మండలానికి చెందిన సీడ్ ఆర్గనైజర్ అయిన బండ్ల రాజశేఖర్ రెడ్డి ఇంటిలో పని చేస్తోంది.బండ్ల రాజాశేఖర్ రెడ్డి తన ఇంటిలో బంగారు పోయిందని అమ్మాయి పై దొంగతనం మోపి మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఆ అమ్మాయి పై ఫిర్యాదు చేసి కేసును పెట్టడం జరిగిందన్నారు.రెండు నెలల క్రితం ఇంట్లో దొంగతనం జరిగితే 11వ తేదీన ఫిర్యాదు చేయడంపై అనేక అనుమానాలు ఉన్నాయి. గద్వాలలో దొంగతనం జరిగితే మల్దకల్‌లో పిర్యాదు చేయడం పెట్టడం ఏమిటి అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో రాదని తెలిసిన పోలీసులు మైనర్ బాలికను పిలిపించి విచారణ చేయడం ఏమిటని నిలదీశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి గద్వాల జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి

సాధారణంగా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాలంటే సామాన్యప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో మైనర్ బాలికపై దొంగనం మోపి విచారించడంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆ మైనర్ బాలిక పురుగుల మందు సేవించింది.. ఆత్మ హత్య ప్రేరణకు కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై హత్యా నేరం సెక్షన్ వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఆ అమ్మాయి జరిగిన విషయాన్ని వాళ్ళ తల్లిదండ్రులకు చెప్పుకొని నేను ఆ దొంగతనం చేయలేదని చెప్పుకొని బాధపడింది.యజమాని బండ్ల రాజాశేఖర్ రెడ్డి నిర్లక్ష్య దొరణికి ఒక మైనర్ బాలిక చనిపోవడం దారుణం మైనర్ లతో వెట్టి చాకిరి చేయించుకోవడమే తప్పు.. దానితో పాటు చేయ్యని దొంగతనానికి ఆ మైనర్ బాలిక పై మోపడం,మళ్ళీ ఆ అమ్మాయి పై కేసు పెట్టడం మరో తప్పు అని అన్నారు.మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఆ మైనర్ బాలిక పై ఫిర్యాదు చేసిన బండ్ల రాజశేఖర్ రెడ్డి ని మైనర్ లతో వెట్టిచాకిరి చేయించడం మల్దకల్ ఎస్ఐ కి తెలియదా? మైనర్ బాలికను ఏ రూల్ ప్రకారం ఎస్ఐ విచారించారు. ఆ మైనర్ బాలికతో వెట్టి చాకిరి చేయించుకోవడం తప్పు కదా అని అంతకు ముందు బండ్ల రాజాశేఖర్ రెడ్డి పై ఎందుకు కేసు పెట్టలేదో కూడా మల్దకల్ ఎస్ ఐ సమాధానం చెప్పాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు.దీని పై సమగ్ర విచారణ చేయ్యాలని మైనర్ బాలిక మృతికి ప్రధాన కారణమయిన బండ్ల రాజాశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని, మైనర్ బాలిక కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజ నేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలా క్రిష్ణ,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అసిఫ్, బిజెపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి ,రజక నరసింహ తదితరులు ఉన్నారు..

## గద్వాల పీజీ సెంటర్ ఎన్నికైన ఏబీవీపీ నూతన కార్యవర్గం

### గద్వాల పీజి సెంటర్ నూతన ఏబీవీపీ కార్యవర్గం

**గద్వాల జిల్లా ప్రతినిధి,(నమస్తే ఉదయం):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల శాఖ ఆధ్వర్యంలో పీజీ సెంటర్ గద్వాల, పాలమూరు యూనివర్శిటీలో నూతన ఏబీవీపీ కమిటీని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గణేష్ , జిల్లా కార్యకర్త నరేష్ పటేల్ పాల్గొన్నారు. పీజీ సెంటర్ గద్వాల ఏబీవీపీ అధ్యక్షులుగా బి. భాస్కర్, పీజీ సెంటర్ గద్వాల ఏబీవీపీ ఉపాధ్యక్షులు కె ప్రవీణ్, పీజీ సెంటర్ గద్వాల ఏబీవీపీ మహిళా ఉపాధ్యక్షులు అరుణ, పీజీ సెంటర్ గద్వాల ఏబీవీపీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్

సంయుక్త కార్యదర్శులు

కె పవన్, నరేష్, మహేశ్వరి

కళాశాల ఇంచార్జ్ పాండు

హాస్టల్ ఇంచార్జ్ జె సునీత

కాలేజీ కల్చరల్ సభ్యులు శిరీషలు ఎన్నిక య్యారు. నూతన ఏబీవీపీ అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ... కళాశాలలో విద్యార్థుల సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొత్త కమిటీకి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.






తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**కొత్తకోట, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):**
మండల పరిధిలో ని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా శనివారం కొత్తకోట మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, మండల అధ్యక్షులు రాజవర్ధన్‌లు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్‌ను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని చాలా మంది విద్యార్థులు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుంచి 8,300 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ ఉందన్నారు. ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ.8,300కోట్లురూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారని,గత ఆరేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తు. విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదని అన్నారు. ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తాం అని మాటలు చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని చెప్పారు. తక్షణమే స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ . కొత్తకోట మండల అధ్యక్షుడు రాజా వర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి, మండల కమిటీ నాయకులు భాను,భరత్,ఆఫ్రిద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్ వినతి పత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కే.రవిచంద్రన్**

**జగిత్యాల, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):**
తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీలో శనివారం




కోరుట్ల మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు

మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యల మీద మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కే.రవిచంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ...కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కార్మికుల ఉద్దేశించి ప్రసంగిస్తూ మెట్ పల్లి మున్సిపాలిటీలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గత 25,30 సంవత్సరాల నుంచి పనిచేసిన కార్మికులకు తక్షణమే పర్మనెంట్ చేయాలని కార్మికులకు పనిముట్లు, బట్టలు, సబ్బులు, నూనెలు, పండుగ సెలవులు సీ.ఎ.లు తదితర బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా జీరో వన్ జీరో హెడ్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికుల పెండింగ్ లో ఉన్న ఏడు నెలల ఏరియాస్ ని కూడా తక్షణమే రిలీజ్ చేయాలని కమిషనర్‌ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర నాయకురాలు మధురమ్మ, కార్యదర్శి హుస్సేన్, అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు శ్రీకాంత్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో అక్రమంగా భారతీయుల తిష్ట

**ప్రత్యేక విమానంలో వెనక్కి పంపిన యూఎస్**

**వాషింగ్టన్,అక్టోబర్26(నమస్తే ఉదయం):** అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్ఎస్ పేర్కొంది. అక్టోబరు 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. 'చట్టబద్ధత లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం' అని డీహెచ్ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికారిక వలసలు 55 శాతం తగ్గినట్లు డీహెచ్ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తో పాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరులు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.





ప్రదర్శనలలో విత్తన, వ్యవసాయ యాంత్రికరణ పై కలెక్టర్ సంతోష్‌కు వివరిస్తున్న నిర్వాహకులు, ప్రదర్శనలో పాల్గొన్న రైతులు

# నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు: జిల్లా కలెక్టర్ సంతోష్

### రైతులకు ఆధునిక పద్ధతుల మీద అవగాహన కల్పించేందుకే రైతు సదస్సులు

### పాత పద్ధతులను విడిచి కొత్త, ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):**
రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (గంజి)లో ఏర్పాటు చేసిన గద్వాల రైతు సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వారు పూజ కార్యక్రమం నిర్వహించి, ఆ తరువాత కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ స్టాల్స్‌లో విత్తనాలు, వ్యవసాయ,ఉద్యానవన పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు, ఎరువులు, పురుగుమందులు, వినూత్న పరికరాలు వంటి వ్యవసాయ, ఉద్యానవనానికి సంబంధించిన పలు వస్తువులు ప్రదర్శించబడ్డాయి.

ప్రతీ స్టాల్‌ను పరిశీలించి అందులో ప్రదర్శించిన సాంకేతికత, ఆధునిక పద్ధతులపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాలో ప్రజలు సుమారు 80 శాతం మంది జీవనాధారం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఆధునిక పద్ధతుల మీద అవగాహన కల్పించేందుకు, పల్లె సృజన, గద్వాల ఎమ్మెల్యే తో కలిసి ఈ రైతు సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులో మొత్తం 40 స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఇందులో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఎరువులు, నానో టెక్నాలజీ ఆధారిత యూరియా,పెస్టిసైడ్స్ వంటి అంశాలను ప్రదర్శించారు. గద్వాల జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో ప్రధానంగా వరి, పత్తి పంటలు సాగు అవుతున్నాయని అన్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ ఇతర డిపార్ట్‌మెంట్ల ద్వారా రైతులకు అధిక లాభాలను కలిగించే పంటల గురించి అవగాహన కల్పించడంమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఒక ఎకరా వరి పంట



ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ సంతోష్

సాగు చేయడానికి సుమారు 12 లక్షల లీటర్ల నీరు అవసరం కాగా, కందిపప్పు, హార్టికల్చర్ వంటి ఇతర డ్రై పంటలకు కేవలం 5-6 లక్షల లీటర్ల నీరుతోనే పంటను సాగు చేయవచని అన్నారు. ఇది నీటి వనరులను సంరక్షించడంలో మాత్రమే కాకుండా, రైతులకు ఖర్చు తగ్గించడంలో కూడా సహాయపడుతుందని అన్నారు. తక్కువ నీటితో మంచి దిగుబడులు అందించే పంటలు కందిపప్పు, పామ్ ఆయిల్, డ్రాగన్ ఫ్రూట్, బత్తాయి మొదలైనవి తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటువంటి పంటలు వేసుకోవడానికి అవసరమైన సాంకేతిక సహాయం కోసం పరికరాలు, టెక్నాలజీ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ పనిని సులభంగా నిర్వహించేందుకు చిన్న చిన్న యంత్రాలు, డ్రోన్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు. పది మంది చేసే పనిని ఇద్దరు చేయగలిగేలా వినూత్న పరికరాలు ఈ స్టాల్స్‌లో ఉన్నాయని అన్నారు. దీనివల్ల కూలీల అవశ్యకత తగ్గి, పంటలపై వ్యయాన్ని తగ్గించవచ్చని అన్నారు. నానో టెక్నాలజీ ద్వారా తయారైన ఫర్టిలైజర్స్ వాడడం ద్వారా అధిక దిగుబడులు, ఖర్చులు తగ్గుతాయని అన్నారు. ప్రతి స్టాల్ మన రైతులకు అవసరమైన సూచనలతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులు ప్రతి ఒక్క స్టాల్‌ను డీటెయిల్‌గా పరిశీలించి, తాము ఉపయోగించవలసిన పరికరాలు ఎంపిక చేసుకోవచ్చనీ అన్నారు. ఈలాంటి సదస్సులను వార్షికంగా ఏర్పాటు చేసి ప్రజలకు మరింత తెలియజేసెల ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

మహిళ సహకార సంఘాల ద్వారా బిస్కెట్ మేకింగ్ యూనిట్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సదస్సు ద్వారా రైతులు తమను తాము మెరుగుపర్చుకోవచ్చని, పంటల పెరుగుదల, ఖర్చు తగ్గింపు, అధిక లాభాలు సాధించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఉపయోగ పడుతుందని అన్నారు. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకుని మరింత మందికి ప్రోత్సాహకంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతు అవగాహన సదస్సును ప్రతి ఏడాది అక్టోబర్-నవంబర్ నెలల్లో నిర్వహిస్తామని తెలిపారు. పాత పద్ధతులను విడిచి కొత్త, ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఈ సదస్సు ద్వారా పల్లె సృజనతో కొత్త, వినూత్న పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తల మార్గదర్శకతతో రైతులకు పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్.డి.ఓ రామ్ చందర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర పోరాటాలు

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):**
జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం గద్వాలలో అనంత కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా 2వ రోజు నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ ప్రకటించారు.


జిల్లా కార్యదర్శి గా ఏ.వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులుగా వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ, జి.రాజు, రేపల్లె దేవదాసు, పరం జ్యోతి, మద్ది లేటి, ఈదన్న, నర్మద, రమేష్ లతో 11 మందితోనూతన జిల్లా కమిటీని ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి జిల్లాను తమ ఆర్థిక అంగ బలాలతో పీడిత ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూన్న అగ్ర కుల భూస్వాములకు వ్యతిరేకంగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను చైతన్యవంతం చేసి వారిని ఉద్యమాలలోకి తీసుకురావలసిన బాధ్యత నూతన జిల్లా కమిటీ పై ఉందని అన్నారు విభజన, విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్య పోరటాలలోకి తీసుకురావాలని అన్నారు. అనంతరం రాబోయే 3 సంవత్సరాలకు గాను జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 18 తీర్మానాలను మహా సభ ఏకగ్రీవంగా ఆమోదించుకుంది.జూరాలలో పూడికతీత పనులు ప్రారంభించి నీటి నిల్వ సామర్థ్యాన్ని 17





టీఎంసీలకు పెంచాలని,ర్యాలంపాడు రిజర్వాయర్ కు మరమ్మతులు చేయాలని,గట్టు ఎత్తి పోతల పనులను వెంటనే పూర్తి చేసి 33 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని తుమ్మిల్ల మల్లమ్మ కుంట రిజర్వాయర్ పనులు వెంటనే ప్రారంభించాలని సీడ్ పత్తి రైతులను మోసం చేస్తున్న సీడ్ ఆర్గనైజర్ ల పై చర్యలు తీసుకోవాలని, త్రై పార్టీ ద్వారా కంపెనీలు రైతులతో నేరుగా ఒప్పందం చేసుకోవాలని, పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టాలని, కంకర ఇసుక మొరం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని 300 పడకలకు పెంచాలని అలంపూర్ చౌరస్తా లోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని జిల్లాలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని, బీచుపల్లి దగ్గర మూతపడిన విజయ వర్ధిని ఆయిల్ మిల్లును పున ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని తదితర 18 తీర్మానాలను మహా సభ ఏకగ్రీవంగా ఆమోదించుకొన్నది రానున్న 3 సంవత్సరాల కాలంలో తీర్మానాల అమలు కు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాలు చేయాలని నిర్ణయించుకున్నారు ఈ మహా సభలలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ వివిధ మండలాల నుంచి సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.





గద్వాల పట్టణం డ్యాం రోడ్డులో నిల్వ ఉంచిన ఇసుక డంపులు, గద్వాల పట్టణం డ్యాం రోడ్డులో నిల్వ ఉంచిన ఇసుక డంప్ ఖాళీ

# రాత్రి అలా... పగలు ఇలా

### జిల్లా కేంద్రంలో భారీగా ఇసుక డంపులు

### జిల్లా కేంద్రంలో ఇసుకకు గిరాకీ

### నిల్వ ఉంచిన ఇసుక భారీ ధరకు విక్రయం

### ట్రాక్టర్ లోడు రూ.8వేలు పలుకుతున్న వైనం

**గద్వాల,అక్టోబర్26(నమస్తే ఉదయం):**
రాత్రి వేళలో టిప్పర్లు, లారీల ద్వారా అక్రమంగా తెచ్చిన ఇసుకను డంపులు ఏర్పాటు చేసి.. పగలు వేళలో దర్జాజా ట్రాక్టర్ ల ద్వారా ఇసుకను విక్రయిస్తు అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారు.

జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణ శివారులో భారీగా ఇసుక డంపులు దర్శనమిస్తున్నాయి. ఇలా డంపు చేసిన వారు భారీ ధరకు ఇసుకను విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ లోడు రూ.8వేలు విక్రయి స్తున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో ఇసుక కొరత సృష్టించడంతో భవనాలు, ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఏర్పడుతోంది.

దీంతో నిర్మాణాలు ఆగిపోతున్నాయి. జిల్లాలో తుంగభద్ర నదీ తీరాన ప్రభుత్వ క్వారీలు ఉన్నా ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వలేదు. దీంతో అక్రమార్కులు కాళేశ్వరం, కర్ణాటక, పెబ్బేర్ లోని గుర్రంగడ్డ నుంచి అక్రమంగా ఇసుకను టిప్పర్‌లద్వారా గద్వాలకు తరలిస్తు భారీగా ఇసుక డంపులు నిల్వ చేస్తున్నారు. ఇసుక డంపులు చేసిన వారికి అధికారులు, నాయకుల మద్దతు ఉండడంతో చెప్పిన ధరకు విక్రయిస్తున్నారు. డంపు చేసినవారు ట్రాక్టర్ లోడు రూ.8వేలకు విక్ర యించి తమ జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక వ్యాపారులు అక్రమంగా నిల్వల చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# 50 మైక్లాన్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ కవర్లను వాడవద్దు

**- డిప్యూటీ కమిషనర్ రవి కుమార్**



**రాజేంద్రనగర్, అక్టోబరు 26(నమస్తే ఉదయం):** 50 మైక్రాన్‌ల కంటే తక్కువ సామర్థ్యం గల ప్లాస్టిక్ కవర్లను వాడితే వారిపై చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తెలిపారు. శనివారం ఆయన ప్రభాత ఉదయంతో మాట్లాడుతూ, పిల్లలకు ఆస్తులు ఇవ్వక పోయినా పర్వాలేదు కానీ మంచి పర్యావరణాన్ని, ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇస్తే చాలని తెలిపారు . ఆరోగ్యం కన్నా ఏది ముఖ్యం కాదన్నారు. 50 మైక్రాన్‌ల కంటే తక్కువ సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ కవర్లను తయారు చేసే ఫ్యాక్టరీల దగ్గర నుంచి విక్రయాలు చేసే దుకాణాల వరకు ఎవరిని వదలం అన్నారు. కూరగాయలు, మటన్, చికెన్, నిత్యవసర వస్తువుల దుకాణాలు, మార్కెట్లు ఇలా ప్రతి ఒక్క ప్రాంతంలో సోదాలు నిర్వహించి జరిమానలు విధించడం జరుగుతుందన్నారు. ఫ్యాక్టరీల్లో 50 మైక్రాన్‌ల కంటే తక్కువ సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ కవర్లను తయారు చేస్తే ఆ ఫ్యాక్టరీలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

**ప్రజలు కూడా బట్ట బ్యాగులు వాడాలి:**

కూరగాయలు, నిత్యవసర వస్తువులకు వెళ్లే ప్రజలు బట్ట బ్యాగులు తీసుకువెళ్లాలని డిప్యూటీ కమిషనర్ కె .రవికుమార్ తెలిపారు. మటన్, చికెన్ లకు వెళ్లే వారు టిఫిన్ బాక్సులు తీసుకుని వెళ్తే మంచిదన్నారు. పర్యావరణం బాగుంటేనే ప్రజలందరూ బాగుంటారని గుర్తుంచుకోవాలన్నారు.

# జూరాల కుడికాలువలో పడి వ్యక్తి మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి జూరాల కుడికాలువలో పడి మృతి చెందిన సంఘటన శనివారం గద్వాల మండలం గుంటిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మదనపల్లి గ్రామానికి చెందిన తెలుగు సవారన్న (52) అనే రైతుకు గుంటిపల్లి శివారులో వ్యవసాయ పొలం కలదు. జూరాల కుడి కాలువ నుంచి గుంటిపల్లి మీదుగా జమ్మిచేడుకు ప్రవహించు కుడికాలువలో విద్యుత్ మోటార్ సరిచేస్తున్న క్రమంలో వరద ప్రవాహానికి ప్రమాదవశాత్తు కొట్టుకపోయాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు గల్లంతైన ఆయన కోసం గాలింపు చర్యలు చేపట్టగా సమీపంలో మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య,పిల్లలు ఉన్నారు. మృతదేహాని పోస్టు మార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు.



# పట్టుదల, కృషి ఉంటే లక్ష్యాన్ని సాధిస్తారు

**- సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ**

**విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ సదస్సు**

**మొయినాబాద్ అక్టోబర్ 26 (నమస్తే ఉదయం):** ట్రేడేస్స్ స్పీచ్ లో విద్యార్థులు ఓపిక, పట్టుదల కలిగి ఉంటేఅనుకున్న లక్ష్యాన్ని సాధిచేందుకు అవకాశం ఉందని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ, విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లు అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ చౌరస్తాలోని విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రేడెక్స్ ఈవెంట్ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో థీమ్ పవర్ ఆఫ్ పెర్సీస్టేన్స్ ఆన్ ఎల్టింగ్ ఫోర్స్






నేపథ్యాల నుంచి వివిధ వ్యక్తుల సందేశాల ఒకరోజు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జేడీ లక్ష్మీనారాయణ, జనగాం శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టుదల, శక్తి, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని తప్పనిసరి సాధిస్తారని సూచించారు. పట్టుదలే ప్రతికూల పరిస్థితుల్లో సత్యాన్ని వెలికితీసేందుకు లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతాయని తెలిపారు. దేశ విదేశాలతో మారుతున్న కాలాన్ని పరిగణిస్తూ విద్యార్థులు ఆవిష్కరణలను అనుసరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

# శభాష్ అనిపించుకున్న ట్రాఫిక్ పోలీసులు

**రాజేంద్రనగర్, అక్టోబరు 26(నమస్తే ఉదయం):** 44వనెంబర్ జాతీయ రహదారిలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం ముందు రోడ్డు ఎగుడు దిగుడుగా ఉండటానికి గమనించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు స్పందించి శనివారం అ. రోడ్డు ను సిమెంట్ తో బాగు చేయించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి రాజేందర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని తమ సిబ్బందితో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు చెప్పించి రోడ్డును బాగు చేసేలా చూశారు . ఈ రోడ్డులో శుక్రవారం బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన గురు మూర్తి అనే విద్యార్థి ఆర్టీసీ బస్సులో నుంచి కిందపడి గాయాలకు గురైన సంగతి తెలిసిందే. ఈ విషయం శనివారం ప్రభాత ఉదయం దినపత్రికలో ప్రచురితమైంది. రోడ్డులో జలమండలి అధికారులు తవ్వి తిరిగి సరిగా వేయకపోవడంతో రోడ్డు ఎగుడు



వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం ఎదురుగా రోడ్డును బాగు చేయిస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు

దిగుడుగా ఉందని రాశారు. అందుకే విద్యార్థి కింద పడ్డాడని పేర్కొన్నారు. దీంతో స్పందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి రాజేందర్ గౌడ్ ఆ రోడ్డును బాగు చేసి శభాష్ అనిపించుకున్నారు. రోడ్ల భవనాల శాఖ చేయాల్సిన పనులను బాధ్యత తీసుకుని ట్రాఫిక్ పోలీసులు చేయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీసులను అభినందించారు.

## అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన

# ఎక్సైజ్ స్టేషన్లను పునఃపరిశీలించాలి

**బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**గత ప్రభుత్వంలో అడ్డగోలుగా విభజన ప్రక్రియ**

**ప్రభుత్వానికి, ప్రజలకు మేలు చేసే విధంగా పునర్విభజించాలి**



మీడియాతో మాట్లాడుతున్న బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**హైదరాబాద్, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన నూతన ఎక్సైజ్ స్టేషన్లను పునఃపరిశీలించాలని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అనంతరం హైదర్ గూడలోని న్యూస్ సెంటర్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో కొంతమంది సంఘ నాయకుల దురాలోచన మేరకు కొంతమంది అధికారుల పోస్టింగుల గురించి ఎలాంటి శాస్త్రీయతను పాటించకుండా అడ్డగోలుగా గ్రేటర్ హైదరాబాద్ లోని బాలానగర్, కుత్బుల్లాపూర్ మల్కాజ్ గిరి, ఉప్పల్, ఘట్ కేసర్, సరూర్ నగర్ ,హాయత్ నగర్, శంషాబాద్, లింగంపల్లి, పటాన్ చెరు, సికింద్రాబాద్ ,ముషీరాబాద్,అమీర్ పేట్, హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్లను రెండుగా విభజించారని ఆరోపించారు.

కొత్త స్టేషన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని, ఆ స్టేషన్ల పరిధిలో నేరాల సంఖ్య గాని భౌగోళిక విస్తీర్ణంను గాని పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా విభజించారన్నారు .చాలా తక్కువ నేరాల సంఖ్య కలిగిన స్టేషన్లను (ఉదాహరణ ఉప్పల్) రెండుగా విభజించి అత్యంత ఎక్కువ నేరాల సంఖ్య కలిగిన దూల్ పేట్ లాంటి స్టేషన్లను విభజించలేదని, తక్కువ విస్తీర్ణం కలిగిన ఉప్పల్, మల్కాజ్ గిరి లాంటి స్టేషన్లను విభజించి ఎనిమిది మండలాలతో ఉన్న మెదక్ లాంటి స్టేషన్లను ఎందుకు విభజించలేదని ప్రశ్నించారు. ఒకవేళ భౌగోళికత ఆధారంగా విభజించినట్లయితే మహబూబ్ నగర్, నిజామాబాదు, కొత్తకోట, నల్గొండ, షాద్ నగర్, కరీంనగర్ లాంటి స్టేషన్లను కూడా విభజించవలసి ఉండేదని అభిప్రాయపడ్డారు. కొత్తగా ఏర్పాటు చేసిన స్టేషన్లలో పోస్టులను కొత్తగా మంజూరు చేయకుండా వాటిని వివిధ జిల్లాల నుండి అనగా హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్, ధూల్ పేట్, రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్, బిఎంపిపి బల్గేరా, నందిని చెక్ పోస్ట్, కృష్ణ చెక్ పోస్ట్, జహీరాబాద్ చెక్ పోస్ట్, డిటిఎఫ్ గద్వాల నుండి తరలించి కేటాయించడం సరియైన నిర్ణయం కాదన్నారు. ఇవన్నీ కూడా రాష్ట్ర సరిహద్దులోని పోస్టులు , అత్యధిక నేరాల శాతం ఉన్న ఏరియాల పోస్టులను తొలగించడం వల్ల ఆయా ఏరియాలలో నేరాలు పెరిగి ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. 14 కొత్త ఎక్సైజ్ స్టేషన్ ల ఏర్పాటు వలన ప్రభుత్వంపై అధిక ఆర్థిక భారం పడుతుందని, ఒక్కో స్టేషన్ కు కనీసం ఒక ఇన్ స్పెక్టర్ ఇద్దరు సబ్ ఇన్ స్పెక్టర్లు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ లు, ఏడుగురు కానిస్టేబుల్ లు చొప్పున 14 స్టేషన్లకు భారీ మొత్తంలో సిబ్బంది, ఒక్కో స్టేషన్ కు ఒక వాహనం , డ్రైవర్ ను సమకూర్చవలసి ఉంటుందని, స్టేషన్ నిర్వహణకు అవసరమైన నిధుల సర్దుబాటు కూడా కష్టం అవుతుందన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో అద్దెకు భవనాలు దొరకక గోల్కొండ స్టేషన్ ను ఎక్సైజ్ అకాడమీలో నడపడం, శేరి లింగంపల్లి స్టేషన్ ను శిథిలావస్థలో ఉన్న ఒక అద్దె భవనంలో కొనసాగించడం జరుగుతుందని, ఒక ఘట్ కేసర్ స్టేషన్ తప్ప దాదాపు మిగతా అన్ని ఎక్సైజ్ స్టేషన్లు కూడా ప్రైవేటు అద్దె భవనాలలోనే కొనసాగుతుండటంతో . ఆయా భవనాల యజమానులు తమ భవనాలను ఖాళీ చేయమని నిరంతరం ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఏర్పాటు చేసిన ఈ స్టేషన్ల విభజనను మార్చి ఒక శాస్త్రీయ పద్ధతి ప్రకారం ఆ శాఖ ఉన్నతాధికారుల సూచనలతో ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరిగే విధంగా పునర్విభజించాలని, నూతన స్టేషన్ల ఏర్పాటును పరిశీలన చేసి కొంత మంది అధికారులకు, పైరవీకారులకు లబ్ధి చేకూర్చే విధంగా కాకుండా నేరాలను అదుపు చేసే విధంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లకుండా ఉండే విధంగా పున పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడేసాబ్, సాయిబాబా, సుమన్, నగేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి తండ మహాద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మోహన్ నాయక్‌ను అభినందించిన ఎమ్మెల్యే**

**శంషాబాద్, అక్టోబర్ 26( నమస్తే ఉదయం):** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి మదనపల్లి తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన మహా ద్వారాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ 18 లక్షల సొంత నిధులతో నిర్మించిన సేవా లాల్ ముఖద్వారాన్ని ప్రారంభించిన అనంతరం రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ఇంటి ముందు ముగ్గు ఇల్లాలి గొప్పతనాన్ని చాటుతుందని అదే విధంగా గ్రామం ముందు ముఖద్వారం గ్రామ ప్రజల గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు.. దీనిని నిర్మించిన లీలా మోహన్ నాయక్ స్థానిక సర్పంచ్ రవీందర్ నాయక్ దంపతులను ఆయన అభినందించారు.

గ్రామం గొప్పతనాన్ని చాటే విధంగా ఈ నిర్మాణం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్. నీరటి రాజు ముదిరాజ్. గుడాల కృష్ణ గౌడ్. దేవరకొండ రమేష్ యాదవ్. లంబాడ హక్కుల పోరాట సమితి నాయకుడు హనుమంతు నాయక్. మదనపల్లి మాజీ ఉపసర్పంచ్ పగడాల ఆంజనేయులు గౌడ్. కోటేష్ గౌడ్. పూసలపాటి యాదయ్య గౌడ్. గుగ్గిళ్ళ రామనాథం. జగన్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి. ఆనంద్ ముదిరాజ్. శ్రీకాంత్ గౌడ్. జుర్కి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



మదనపల్లి తండా మహాద్వారాన్ని ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్








# నీటి వనరుల పునరుద్ధరణ, పరిరక్షణకై అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలి

**- జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** నీటి వనరుల పునరుద్ధరణ, పరిరక్షణకై అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల అన్నారు.

శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జలశక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారిశక్తి సే జలశక్తి అనే ఇతివృత్తంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనశక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రెటరీ అమిత్ శుక్ల మాట్లాడుతూ.. నీటి సంరక్షణ మరియు నిర్వహణలో మహిళలు కీలక భూమిక నిర్వహించాలని, నీటి సంరక్షణ, ప్రాముఖ్యత, భూగర్భ జలాలు, నాణ్యమైన నీటి సరఫరా, స్వచ్ఛమైన నీటి వనరుల ప్రాముఖ్యతను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సంబంధిత శాఖలన్ని సమన్వయంతో పని చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

జిల్లాలో చేపట్టిన వాటర్ బాడీస్ పనులు అన్నింటిని జియో టాకింగ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, డి ఆర్ డి ఓ శాఖలు జిల్లాలో చేపట్టిన పనులపై పిపిటి ప్రజెంటేషన్ నిర్వహించారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన మొక్కలు నాటారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన పరిశీలించారు.

ఈ సమావేశంలో జల శక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్ మధుసూదన్, డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు, జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి, భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మోహన్, జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిపిఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు చదువులో రాణించాలి:జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారిణి సుధారాణి

**ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం):** బాలికలు చదువులో రాణించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారిణి సుధారాణి అన్నారు. శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు సంక్షేమశాఖ,జిల్లా మహిళా సాధికారత, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమాన్ని గద్వాలలోని బాల సదనం లో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్ల లను రక్షించు కుందాం అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డీడబ్ల్యూఓ మాట్లాడుతూ... ఆడపిల్లలపై ఉండే వివక్షత, హింస, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని అన్నారు. బాలికలు స్వయం సమృద్ధి సాధించాలని, గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులకు




దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం హర్షణీయమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల కోసం అనేక చట్టాలను తీసుకువచ్చాయని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఆడ పిల్లలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురిచేయద్దని, బాల్యవివాహాలు, ఆడపిల్లల విక్రయం చట్టరీత్యా నేరమని అన్నారు.

మహిళా, శిశు సంక్షేమశాఖ,జిల్లా మహిళా సాధికారత, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈకార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ సహదేవుడు సర్ అండ్ సీడబ్ల్యూసీ మెంబర్ జయభారతి, డీసీపీ నరసింహ కౌన్సిలర్ సురేష్ , డి హెచ్ ఈ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ సరోజ, చిట్టెమ్మ, ఆర్థిక అక్షరాస్యత నాగరాజు, అకౌంటెంట్ వేణుగోపాల్, కమ్యూనిటి ఎడ్యూకేటర్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733